# ఆదర్శమూర్తి

## نبذه من حياة الرسول ﷺ

ايس ام ملك



مكتب توعية الجاليات بالخبيب ببريدة

دعوة | تعليم | مطبوعات | أعمال خيرية | رحلات الحج والعمرة

تلغو
٥٢

Brief Sketch of Life &
Movement of Muhammad (SAS)
(Telugu)

# ఆదర్శమూర్తి

**Adarshamoorthy**

**Brief Sketch of Life & Movement of Muhammad (SAS) (Telugu)**

© Cooperative Office for Call & Guidance at Buraiydah, 1999

**King Fahd National Library Cataloging-in-Publication Data**

Mallick, S.M.

Brief Sketch of Life and Movement of Muhammad

- Buraiydah.

40 P. , 12 X 17 cm.

ISBN 9960 - 783 - 55 - 3

1- Prophet Mohammad' Life

I- Title

239 dc 0267/20

Legal Deposit no. 0267/20

ISBN : 9960 - 783 - 55 - 3

# ఆదర్శమూర్తి

(సల్లల్లాహు అలైహి వ సల్లం)

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడయిన అల్లాహ్ పేరుతో

# శుభోదయం

ఆనాడు చిరునవ్వుల చిందులు త్రొక్కుతూ తూర్పు పడక నుంచి లేచిన ప్రభాకరుని లేకిరణాలు ఏదో గుసగుసలాడుకున్నాయి. పిచ్చుకల కిచకిచల్లో అనిర్వచనీయమయిన ఆనందానురాగాల పరిశుద్ధ గీతం రాగసుధ పలికింది. దొంతరలు దొంతరలుగా వినూత్న సందేశ పరిమళాన్ని పంచి పెడుతున్నాయి పిల్లగాలులు. నగరంలో ఏదో క్రొత్త శోభ తొంగి చూస్తోంది.

అది క్రీ.శ. 570 నాటి అరబ్బు దేశంలోని మక్కా నగరం. ఎంతో గౌరవప్రదమైన ఖురైష్ వంశంలో అబ్దుల్లాహ్ సతీమణి ఆమినాకు జ్యోతిర్మయుడయిన బాబు కలిగాడు. ఆయనే ముహమ్మద్ – కాలగతిని మార్చివేసిన శూరుడు. ప్రపంచ విప్లవాల్లో అత్యద్భుతమైన విప్లవాన్ని లేవదీసిన మేటి యోధుడు, మూఢ జనాన్ని మహాజ్ఞానులుగా చేసిన అద్వితీయ సంస్కర్త. బానిసల్ని పాలకులుగా మార్చిన అనుపమ ప్రతిభాశాలి. జీవనదాయక సందేశాన్ని – ఇస్లాం సందేశాన్ని – లోకానికి పరిచయం చేసిన మానవ మహోపకారి; దైవానుగ్రహం ఆయనపై కలుగుగాక!

వేయిన్నొర సంవత్సరాల క్రితం మనం చూస్తున్న ఈ ప్రపంచం ఎల ఉండేదో ఊహించడం కష్టం. అంతా అజ్ఞానాంధకారమయం. అందులోనూ అన్ని విధాలుగా వెనుకబడ్డది అరబ్బు దేశం. ఎన్నో భౌగోళిక, సాంస్కృతిక కారణాలవల్ల నాగరిక లోకంతో ఎలాంటి సంబంధమూలేక మూఢత్వం ముదిరి అజ్ఞాతంగా ఉండిపోయింది. జూదం, వ్యభిచారం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలు ప్రబలి భోగ విలాసాలు మరిగారు అరబ్బు వాసులు. దోపిడీలు, దుండగాలు, హత్యలు రక్తపాతాలు ఉగ్గుతో పోసిన విద్యలయ్యాయి. అలాంటి చారిత్రాత్మక పతన కాలంలో ప్రభవించారు ప్రవక్త ముహమ్మద్. పుట్టడానికి పూర్వమే పితృప్రేమను కోల్పోయారు. (ముహమ్మద్ జననానికి ముందు కొన్ని నెలల క్రితమే తండ్రి అబ్దుల్లాహ్ పరమపదించారు) మాతృవాత్సల్యానికి కూడా శైశవంలోనే నోచుకోలేక పోయిన కారణాన మొదట తాత అబ్దుల్ ముత్తలిబ్, తరువాత బాబాయి అబూతాలిబ్ పోషణా భారం వహించారు. తల్లి దండ్రుల ప్రేమానురాగాలకు దూరమైనా బంధువులు ఆయన్ని కంటిపాపగా కాపాడి సాకారు. బాల్యంలోనే వాణిజ్య బృందాలతో ప్రయాణాలు చేయసాగారు. దూర దేశాలను సందర్శించారు.

నిరక్షరాసి అయిన ముహమ్మద్(సఅసం) వాణిజ్యరంగంలో గొప్ప నైపుణ్యం గడించడమేకాక తన సత్యసంధతకు, విశ్వసనీయతకు తానే సాటి అనిపించుకున్నారు. దానికి ముగ్ధులైన అరబ్బులే ఆయన్ని సాదిక్ (సత్యసంధుడు), అమీన్(విశ్వసనీయుడు) అని పిలువసాగారు. ఆ కాలంలోనే ఆయన పేరు ప్రఖ్యాతులు విని, గొప్ప వంశస్థురాలైన ఖదీజా అనే వితంతువు తన వ్యాపార ప్రతినిధిగా దూరదేశాలలో వర్తకం చేయడానికి నియమించారు. అప్పుడు ముహమ్మద్‌గారి కర్తవ్య దక్షత, స్వరూపస్వభావాల స్వచ్ఛత ఇత్యాది గుణగణాలకు ముగ్ధురాలైన ఖదీజా ఆయనతో వివాహమాడ సంకల్పించి తన అభీష్టాన్ని ఆయనకు తెలిపారు. పర్యవసానంగా పాతికేళ్ళ

ముహమ్మద్ సల్లలై ఏళ్ళ పితంతువును తన జీవిత సహచారిణిగా, సలహాదారిణిగా స్వీకరించారు. కష్టభూయిష్టమయిన జీవిత దశల్లో ఆమె మహాప్రవక్త (సఅసం)ను ఆదుకున్న తీరును గమనిస్తే ఆమెలోని ఔదార్యం, సహృదయత మరియు మహాప్రవక్త (సఅసం) ఆమెను ఎన్నుకోవడంలో కనబరచిన హృదయపరిజ్ఞానం మనకు అవగతమవుతాయి.

## దైవ సందేశం ప్రభాసిస్తుంది

తొలి నుండి కూడా ముహమ్మద్ (సఅసం)కు బహుదైవోపాసన, విగ్రహారాధన అంటే నిరసన, ఏహ్యభావం ఉండేవి. అందుచేతనే బాల్యంలోనూ ఈ అత్యాచారానికి దూరంగా ఉన్నారు. వయస్సు హెచ్చిన కొద్దీ ఆయనలో సృష్టికర్తకూ సృష్టికీ మధ్యగల సంబంధాన్ని తెలుసుకోవాలన్న అంతర్ ప్రేరణ అధికమవసాగింది. తన చుట్టూ ప్రబలి ఉన్న నైతిక సంక్షోభం, సాంఘిక దురాచారాలు, మూఢత్వం, మోటుతనం దూరమయ్యేది ఎలా? తన ప్రజలను రాళ్ళ పూజ నుంచి ఎలా రక్షించడం? అని ఆయన ఎంతో చింతించేవారు. దారికానరాక ఖేదపడేవారు. నగరానికి వెలుపల 'హిరా' అనే కొండ గుహకు వెళ్ళి ఏకాంతంగా ఏకాగ్రతతో చింతన చేస్తూ కొంతకాలం గడిపేవారు. ఇలా చేయడం ఆయనకు అలవాటు అయిపోయింది. ఒక రోజు ఇలాగే ధ్యాన నిమగ్నులై ఉన్నప్పుడు ఒక అపరిచితమైన కంఠం వినిపించింది:

"పఠించు! సృష్టించిన నీ ప్రభువు పేరుతో!!" విస్మయంలో ముంచెత్తింది ఆ పిలుపు. తానయితే నిరక్షరాసి, పఠించేదెలా?

దైవనిర్ణయాలను మానవమాత్రులు సరిగ్గా అర్థం చేసుకోలేరు. అల్లాహ్ తన సందేశాన్ని, తద్వారా తన కరుణానుగ్రహాల వర్షాన్ని కురిపించేందుకు ఎవరిని ఎన్నుకున్నాడు?- ఒక నిరక్షరాసిని!

ఆ విధంగా దైవవాణి ప్రథమంగా ముహమ్మద్(సఅసం)పై అవతరించింది. అప్పుడాయనకు నలభై ఏళ్ళు. ఆయన కొరకు జ్ఞాన ద్వారాలు తెరచుకున్నాయి. విశ్వకార్యకలాపాల వెనుక పనిచేసే ఎన్నో నిగూఢ సత్యాలు ఆయనపై ప్రకాశితమయ్యాయి. మానవులకై వారి సృష్టికర్త నిర్దేశించిన మార్గచిహ్నాలు నిగనిగలాడసాగాయి. మూఢాచారాల కారుచీకట్లలో తల్లడిల్లిపోతున్న మానవాళిని పైకి లేవదీసి కాంతిమయమైన సన్మార్గాన నడిపించే బాధ్యత ఆయనపై పడింది. ఆయనకు దైవదౌత్యం అప్పగించబడింది. ఆయన ఇకపై ప్రజలకు దైవవాణి వినిపించే వైతాళికుడు-దైవప్రవక్త!

ఆయన మానవాళికి చేసిన జ్ఞానబోధకు, దైవసందేశానికి సారం ఇదే-

★ సృష్టికర్త ఒక్కడే. ఆయనే మనకూ సృష్టియావత్తుకూ ప్రభువు, స్వామి, పాలకుడు.

★ ఆరాధన, ఉపాసన, విధేయతలకు ఆయన తప్ప మరెవరూ అర్హులుకారు.

★ సకలచరాచర సృష్టి ఆయన ఆజ్ఞలనే శిరసావహిస్తుంది. సృష్టి శ్రేష్ఠులయిన మానవులు సయితం మనస్ఫూర్తిగా ఆయన ఆజ్ఞలనే పాలించాలి.

★ మరణానంతరం మనమంతా ఆయన ముందు హాజరై చేసిన పనులకు వివరణ సమర్పించుకోవలసి ఉంటుంది.

★ ఇహలోకంలో మనం ఆయన అభీష్టానికి అనుగుణంగా నడుచుకుంటే పరలోకంలో ఆయన బహూకరిస్తాడు. అన్యథా ప్రవర్తిస్తే నరక యాతన చవిచూడవలసి ఉంటుంది.

★ అల్లాహ్ తన మార్గం తెలుపేందుకే ప్రవక్తల్ని ప్రభవింపజేశాడు. ప్రవక్తలు కేవలం మానవులే, అయితే దైవ సందేశం వారి వద్దకు వస్తుంది. వారు ప్రతి జాతిలోను, ప్రతి దేశంలోను, ప్రతి యుగంలోను, ప్రభవించారు.

ఈ ప్రవక్తల పరంపర నాతో అంతమవుతుంది. నేను దేవుని అంతిమ సందేశహరుణ్ణి. నేను అందజేసే సందేశాన్ని విశ్వసించి దానికి అనుగుణంగా ఆచరించడంలోనే భూలోకవాసులకు ఇహపరాల సాఫల్యం ఉంది.

మకా వాతావరణంలో అణువణువున బహుదైవోపాసన నిండుకుని ఉంది; ప్రజల్లో అవినీతి రక్తమై ప్రవహిస్తోంది; ఇలాంటి వాతావరణంలో, ఆ ప్రజల మధ్య ఏకేశ్వర వాదం, నైతిక పునరుద్ధరణ ఉద్యమం వర్ధిల్లుతాయా? ఆ పరిస్థితుల్లో ఇస్లాం విప్లవాత్మక సందేశాన్ని ఒక్కసారిగా ప్రజల ముందుంచడం కన్నా ఒక్కొక్కరినే ఆకర్షించడం, ఒక క్రమం ప్రకారం జనుల్లో సందేశం ప్రత్యక్ష పరచడం సమంజసం. అందుచేత ప్రప్రథమంలో మహాప్రవక్త తన ఆప్తులయిన వారినే నూతన మార్గం వైపునకు ఆహ్వానించారు. తత్ఫలితంగా ఆయన సతీమణి ఖదీజా (రజి అల్లాహు అన్హా) బాబాయి కుమారుడు అలీ (రజి అల్లాహు అన్హు), మిత్రుడు అబూబకర్ (రజిఅన్) కొత్త విశ్వాసాన్ని ఆశ్రయించినవారిలో అగ్రగాములయ్యారు. ఈ పరిశుద్ధ హృదయులే, అనేక దేవుళ్ళను విసర్జించి ఏకైక దేవుని సన్నిధిలో తప్ప మరెక్కడా తలవంచమని సంకల్పించుకున్న తొలి ధీరులు– అల్లాహ్ వారితో ప్రసన్నుడవుగాక!

## దైవ మార్గం పూలబాట కాదు

ఇలా ఒక్కొక్కరినే ఆహ్వానిస్తూ వ్యక్తిగతంగానే ప్రచారం కొనసాగించారు మహాప్రవక్త (సఅసం). మూడేండ్లు గడిచిపోయాక దైవాదేశం ప్రకారం బాహాటంగా దైవ సందేశ ప్రచారం మొదలెట్టారు. మిథ్యా భగవానులయిన వాటన్నింటిపై మహాప్రవక్త తీక్షణమయిన విమర్శలు ప్రారంభమయ్యాయి. “కనీసం మీ మొరలు కూడా వినలేని దేవుళ్ళను మీరు పూజిస్తారా? ఇవి కేవలం శిలా విగ్రహాలు కావా? విశ్వాన్నంతటినీ సృజించి, పోషించి పాలించే అల్లాహ్ ఒక్కడే కదా మన ఆరాధనలకు, ప్రార్థనలకు అర్హుడు?” అన్న

హేతుబద్ధమైన వాదనకు మక్కా మతాధిపతులు మండిపడ్డారు. "మీ మూఢాచారాలు, మీరు సొంతంగా సృజించుకున్న సామాజిక వ్యవస్థ, మీ నాయకత్వం దేవుని ఎదుట ఏ మాత్రం చెల్లవు. దైవ సమ్మతమయిందే ఆయన సూచించిన మార్గమే?" అన్న ప్రకటన విని కాలుకాలిన పిల్లుల్లా గంతులు వేశారు మక్కా నగర నాయకులు.

కాని ప్రజ్వరిల్లే ప్రభాకరుని ప్రభావాన్ని మూర్ఖత్వపు మబ్బులతో కప్పిపుచ్చటం సాధ్యమా? మిథ్యా సిద్ధాంతాల తటపటల్లేని సరళమైన విశ్వాసాలు ఖురైష్ ప్రజల అంతర్యాలను చూరగొన్నాయి. సర్వమానవ సమానత్వం, సత్యం, సౌశీల్యం, నీతి, నిజాయితీ, న్యాయం, సౌభ్రాతృత్వం లాంటి మానవీయ సిద్ధాంతాలు పునాదిగా స్థాపించబడిన జీవన వ్యవస్థ క్రమేణ మక్కా ప్రజాబాహుళ్యాన్ని బాగా ఆకర్షించింది. వారు ఇతోధికంగా ఇస్లాంను స్వీకరించసాగారు. ఈ క్రొత్త ధర్మం ఇలా శక్తిని పుంజుకోవటం మక్కా నాయకులకు ఏ మాత్రం సహించలేదు. దీన్ని తుదముట్టించడానికై సన్నాహాలు చేయసాగారు. కాని వారు చేయగలిగినదల్లా ఒక్కటే. మహా ప్రవక్త (సఅసం)ను అవహేళన పరచటానికి, ఆయన్ని కించపరచటానికి మక్కా రౌడీలను పురికొల్పడం, వివిధ తెగలవారిని ప్రేరేపించి, వారివారి తెగల్లో ఇస్లాం స్వీకరించిన వారిని రకరకాలుగా బాధపెట్టించడం. తమ సహకారంపై ఆధారపడి ఉన్న ముస్లింలను అష్టకష్టాల పాలు చేసి, వారు ఏకైక దైవాన్ని త్యజించేలా బలాత్కరించడం. అయితే మిథ్యావాదులు పెట్టే అవరోధాలకు జడిసేందుకు "సత్యం" అంత బలహీనం కాదు. మిథ్యా దృష్టిని ఆశ్రయించినవారయితే బలిహీనులు కాగలుగుతారు, ఒక్క ఊపుకే తమ సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి చల్లగా కూర్చోగలుగుతారు. కాని అలాంటి బలహీనత, పరమ సత్యాన్ని జీవితపరమార్థంగా స్వీకరించిన వారి దరిదాపులకు కూడా చేరదు; వారిని క్షణికమైన భయభ్రాంతులు వంచించజాలవు.

స్వయంగా తనపై మక్కా విరోధులు జరిపిన అత్యాచారాలను మహాప్రవక్త ఎన్నడూ లెక్కచేయలేదు. దైవ దౌత్యపు సత్కార్య భారాన్ని స్వీకరించిన నాడే ఆయనకు ధర్మమార్గంలోని మెట్టపల్లాలన్నీ అవగత మయ్యాయి. కాని ఆయన బాధపడేదల్లా తన అనుయాయులను గురించే! ఎందుకంటే మక్కా ప్రముఖులంతా ఏకమయి నవ జీవన విధానాన్ని ఆశ్రయించిన వారిపై జరిపిన దురాగతాలు ఇన్నీ అన్నీ కావు. మహాప్రవక్త (సఅసం) ప్రియ అనుచరుల జీవితం దుర్భరం కాసాగింది. పొద్దు గుంకితే రాత్రి గడవటం, తెల్లవారితే పొద్దుపోవడమూ కష్టసాధ్యమయి పోయింది. అప్పుడు దైవాజ్ఞానుసారం మహాప్రవక్త(సఅసం) తన సహచరులను(సహాబాను) 'అబిసీనియా'కు వలసపోవటానికి అనుమతించారు. ఆ దేశపు క్రైస్తవ రాజు తన సహన స్వభావం వల్ల చుట్టు ప్రక్కల దేశాల్లో ఖ్యాతి గడించాడు. అక్కడయినా దైవాదేశాల ప్రకారం జీవితం గడపటానికి వీలవుతుందన్న ఆశతో ముస్లింలు మొత్తం 101 మంది (83 మంది పురుషులు, 18 మంది స్త్రీలు)ఎర్ర సముద్రం దాటి అబిసీనియా చేరుకున్నారు.

## తానొకటి తలచిన...

ముస్లింలు తమ విశ్వాసరక్షణకై అబిసీనియా (ఇథోపియా) తరలిపోయారని విన్న మక్కా నాయకులు స్థిమితంగా కూర్చోలేకపోయారు. అబిసీనియా రాజు వద్దకు రాయబారాన్ని పంపారు. మక్కా దౌత్యవర్గం వెళ్ళి అబిసీనియా రాజు నజాషి(నీగస్)ని సందర్శించింది. అక్కడ ఆశ్రితులయిన ముస్లింలు తమ దేశపు సంఘ విద్రోహులని, కనుక వారిని తమకు అప్పగించవలసిందని వారు కోరారు. కుతంత్రాన్ని గ్రహించిన ముస్లింలు తాము ఏ విధంగానూ దోషులం కామనీ, మూఢత్వానికి స్వస్తిచెప్పి సహజ ధర్మాని ఆశ్రయించి, తదనుగుణంగా జీవిస్తున్న సామాన్య ప్రజలమని

విశదపరచారు. ఇస్లాం స్వీకారానికి పూర్వం ఉన్న తమ నైతిక, సాంఘిక దుస్థితిని, విగ్రహారాధన తదితర అపవిశ్వాసాలను వారు వివరించారు. దేవుని ఏకత్వపు మౌలిక విశ్వాసం పునాదిగా కలిగి, సర్వమానవ సమానతా భావంతో ఏర్పడిన మార్గాన్ని అవలంబిస్తున్నామనీ, తమకూ తమ దేశవాసులకూ వచ్చిన తగాదా అంతటికీ కారణం ఈ విషయాలేనని తెలిపి నజాషీని తృప్తి పరచారు.

తమ జిత్తులు పారకపోయేటప్పటికి మక్కా రాయబారులు మంతనాలు సాగించి ఏవిధంగానైనా నజాషీ కళ్ళ ఎదుట ముస్లింలను కించపరచాలని, అతని అంతర్యంలో వారి పట్ల ద్వేషం జనింపజేయాలని ఎత్తుగడ వేశారు. అందుకుగాను ముస్లింలు ఏసుక్రీస్తును దేవుని కుమారునిగా అంగీకరించరని నజాషీతో చెప్పుకుని ఘనకార్యం చేసినట్లు సంబరపడ్డారు. కాని ముస్లింలు కడు ధైర్యంగా తాము సత్యమని భావించినదాన్ని ఇంచుకయినా దాచకుండా చెప్పివేశారు. సత్యాన్ని కప్పిపుచ్చడమే 'కుఫ్ర్', అదే 'విశ్వాసానికి' ప్రతికూలమయిన మాట. ఆ 'కుఫ్ర్', అంటే సత్యాన్ని కప్పిపుచ్చే పద్ధతిని కాదనే కదా వారు కష్ట నిష్ఠూరాలు భరించి తమ స్వగృహాలను సహితం కాదని ఇంత దూరం వలస వచ్చారు?

"క్రీస్తు, దేవుని దాసుడు దైవసందేశహరుడు మాత్రమే! పవిత్రమయిన కన్య మేరి గర్భాన పుట్టిన దైవాత్మ స్వరూపుడు (రూహుల్లాహ్), దైవ ప్రవచన మూర్తి (కలిమతుల్లాహ్)!!" అని వారిచ్చిన జవాబును నజాషీ మెచ్చుకోవడమే కాక దాన్ని ధృవపరచాడు కూడా.

దివ్య ఖురాన్, ఆలి ఇమ్రాన్ సూరా 39,45వ ఆయత్‌లలో ఏసుక్రీస్తును దేవుని వచనంగాను 'నిసా సూరా' 171వ ఆయత్‌లో దేవుని ఆత్మగాను ప్రస్తావించటం జరిగింది.

మిథ్యావాదులు తమ పన్నాగాలు పారకపోయేసరికి వచ్చిన దారినే తిరోన్ముఖులవటంకన్నా వేరే గత్యంతరం లేక పోయింది. సత్యాన్ని వెంబడించి నిలువనీడలేకుండా చేయాలనుకున్నారు కాబోలు - కాని సత్యం తన స్థానాన్ని తానే నిలుపుకుంటుంది!

## సాంఘిక బహిష్కరణ

దైవ ప్రవక్తగా నియమితులయిన తరువాత ఆసన్నమయిన పదవ సంవత్సరం మహాప్రవక్త (సఅసం) ఉద్యమ జీవితంలో అత్యంత బాధాభరిత మయిన కాలం. ఖురైష్ తెగలన్నీ ఏకమై ముస్లింలనూ, మహాప్రవక్త (సఅసం) కుటుంబంలోని వారందరినీ, అంటే బనీహాషిమ్ వంశం మొత్తాన్ని గత మూడు వర్షాలుగా సంఘబహిష్కరణ చేశారు. తన వంశం వారితో సహాబా (సహచరులు) సమేతంగా మహాప్రవక్త (సఅసం) "షి అబె అబూ తాలిబ్" అనే వీధిలో బందీలుగా ఉంటూ ఉన్నారు. వీధికి అన్ని వైపులా బలిష్టమయిన కాపలా నియమించి, ఏవిధమైన ఆహారధాన్యాలు, తినుబండారాలు లోనికి చేరడానికి వీలులేకుండా కట్టుదిట్టాలు చేశారు మక్కావాసులు.

మూడేండ్ల ఎడతెగని ఈ బహిష్కరణవల్ల వెన్ను విరిగినంత పనయ్యింది ఇస్లామీయ ఉద్యమ అనుయాయులకు. ఆకులలములూ ,చివరికి ఎండిపోయిన చర్మమూ తిని ప్రాణాలు నిలుపుకోవలసిన నికృష్టఘడియలు ఎదురయ్యాయి. విశ్వాసుల సహన గుణానికి పరీక్షా సమయం అది. పరీక్షా జ్వాలల్లో కరిగి, మహాప్రవక్త (సఅసం) శిక్షణపోతలో మేలిమి బంగారంలా మెరిసిపోయే తరుణాలు సహాబా వారికి అమితంగా లభించాయి.

దైవమా అంటూ ఆ సంవత్సరమే బహిష్కరణా బంధనాలు తెగాయంటే, గతపదేళ్ళుగా తనకు అండగా, నీడగా నిలుస్తూ ఆపద కాలంలో ఆదుకుంటూ వచ్చిన మహాప్రవక్త (సఅసం) బాబాయి అబూతాలిబ్‌గారు హఠాత్తుగా

మరణించారు. ఈ విపత్తు నుండి ఇంకా తేరుకోనక మునుపే మరొక గాయం సహనమూర్తులయిన మహాప్రవక్త (సఅసం) హృదయాన్ని పీడావృతం చేసింది. నబువ్వత్ (దైవదౌత్యం) ప్రారంభం నుండి మహాప్రవక్త(సఅసం)కు ఓదార్పును, తృప్తిని, మానసిక శాంతిని చేకూర్చి సుఖదుఃఖాల్లో తోడునీడగా మసలిన ఆయన జీవన సహచారిణి హజ్రత్ ఖదీజా దివంగతులయ్యారు (దైవం ఆమెపట్ల ప్రసన్నుడవుగాక!). ఈ బాధాపరంపర కారణంగా నబువ్వత్ పదవ వర్షాన్ని "అముల్ హుజ్న్" (విషాద సంవత్సరం) అని ప్రస్తావించేవారు మహాప్రవక్త (సఅసం).

## హేతుబలానికి ఓడిపోయి...

హజ్రత్ ఖదీజా, అబూతాలిబ్ గార్ల నిష్క్రమణానంతరం మహాప్రవక్త (సఅసం) పట్ల మక్కా అవిశ్వాసుల విరోధం మరింతగా ముదిరింది. విశ్వాసుల జీవితం మరీ దుర్భరమయిపోయింది. మహాప్రవక్త (సఅసం)కు రేయింబవళ్ళు దుస్సహమయ్యాయి. చివరికి ఆయన తన అరుగు నుంచి బయట అడుగు పెట్టడమే కష్టసాధ్యమయిపోయింది. ఆ కాలంలోనే మహాప్రవక్త(సఅసం) శిరస్సుపై నడిబజారులో చెత్తాచెదారం వేశారు. అంటే మిథ్యావాదులు - హేతువూ వివేకమూ జ్ఞాన మార్గాలకు స్వస్తి చెప్పి దైవ సందేశహరుణ్ణి ఈ విధంగా శారీరకంగా, మానసికంగా హింసించడం మొదలెట్టారన్నమాట!

ఆపైన దైవసమ్మతమయిన జీనవ మార్గాన్ని స్వీకరించలేకపోయిన మక్కా దురదృష్టవంతులు, మానవ మహోపకారి ముహమ్మద్ (సఅసం) కార్యకలాపాలను అతి తీక్షణంగా పరికించసాగారు. వారి వైషమ్యంలో విషం నానాటికీ అధికం, అధికతరం కాసాగింది. కారణం? సమాజంలోని నవనీత మంతా ఇస్లామీయ ఉద్యమ పతాకం క్రింద మోహరించసాగింది. మక్కాలో

మంచివారుగా, గౌరవనీయులుగా ఖ్యాతి చెందిన వారంతా మహాప్రవక్త (సఅసం) నాయకత్వాన దైవవాణి ఔన్నత్యానికి పాటుపడసాగారు. ఇస్లామీయ సద్వచనాన్ని స్వీకరించని వ్యక్తి ఒక్కడయినా లేని ఇల్లు మక్కాలో లేకపోయింది. ఇలా తమ ఆప్తులే ఆత్మీయులే తాము తిరస్కరించిన "నవజీవన వ్యవస్థ"ను ఆశ్రయించటం అవిశ్వాసుల అంతర్యాల్లో అగ్ని జ్వాలలు రేపింది.

సత్సందేశం మక్కా పొలిమేరలను దాటి చుట్టు ప్రక్కలనున్న ప్రదేశాల వరకు వ్యాపించసాగింది. మక్కానగరం పురాతన కాలం నుండి ఆధ్యాత్మిక కేంద్రంగా పరిగణించబడేది. తత్కారణంగా వాణిజ్య ప్రాముఖ్యత కూడా దానికి ప్రాప్తించింది. నిత్యం యాత్రికులతో వ్యాపారులతో కళకళ లాడుతూ ఉండేది- ముఖ్యంగా 'హజ్' యాత్రకాలంలో ఆ సదవకాశాన్ని వినియోగించుకుంటూ దైవసందేశహరులు ముహమ్మద్ (సఅసం) వ్యాపారులతో, యాత్రికులతో సంభాషించేవారు. వారికి ఇహపరాల విజయాన్నీ మంగళ శ్రేయాలనూ ప్రసాదించే జీవనదాయకమయిన దైవవాణిని వినిపించేవారు; మానవ ప్రకృతిని ఆకర్షించి ఉజ్వలమయిన వ్యక్తిత్వాన్ని రూపొందించే జీవన వ్యవస్థ వైపునకు ఆహ్వానించేవారు. ఆ ప్రయత్నాలు ఫలించి ఉద్యమానికి ఎంతో దోహదం చేకూరింది. కాని మక్కా విరోధులు దాన్ని ఎలా సహింపగలరు? పరదేశీయుల్లో మహాప్రవక్తను గురించి దుష్ప్రచారం ప్రారంభించారు. ముహమ్మద్(సఅసం) సందేశం వల్ల మక్కా కుటుంబాలలో వైషమ్యాలు పెరిగాయని, విభిన్న వంశాలలో పరస్పర దురభిప్రాయాలు చెలరేగాయని, ముహమ్మద్(సఅసం) బోధనల్లో "ఏదో మాయ" ఉందని ఆరోపించసాగారు. హేతువుకు, బుద్ధి వివేకాలకు విడాకులిచ్చిన వారినయితే మక్కా వాసుల మాటలు ఆకర్షించగలవు. కాని మస్తిష్కాన్ని అదుపుల్లో ఉంచుకున్నవారు జీవంలేని జిహ్వాలజోరును ఎలా జీర్ణం చేసుకోగలరు?

★ ★ ★

# హిజ్రత్

పదమూడు సంవత్సరాలు దైవసందేశాన్ని ప్రతికూల వాతావరణంలో ప్రజలకు అందజేస్తూ దానిపట్ల వారి ఉపేక్షను చూస్తూ బాధాపూరితమయిన జీవితాన్ని గడిపారు మహాప్రవక్త(సఅసం). ఎస్రిబ్ అనే నగరంలో ప్రశాంతంగా దైవాదేశానుసారం ఇస్లామీయ ఉద్యమాన్ని నడిపించే కేంద్రం ప్రాప్తంకానున్నట్టు అక్కడ ముస్లింలకు అల్లాహ్ అభీష్టాన్ని నెరవేర్చి జీవితం గడిపే స్వేచ్ఛావకాశాలు ఉన్నట్లు సూచనలు కనిపించాయి. దీనికి ముఖ్యమయిన కారణాలు రెండు:

ఒకటేమంటే, ఎస్రిబ్‌లో యూదులు అధికంగా ఉండేవారు. వారి ద్వారా దైవ సందేశహరుల గురించి, ప్రవక్తల గురించి, మార్గదర్శకమయిన దైవవాణి గురించి, మరణానంతర జీవితం గురించి అక్కడి బహు దైవారాధకులు సయితం కొంత వరకు విని ఉన్నారు. అందుచేత తాను దైవసందేశహరుణ్ణి అని, తాను వినిపించే ఖురాన్ దైవవాణి అని మహాప్రవక్త(సఅసం) ప్రకటించినప్పుడు వారికది అతిసునాయాసంగా బోధపడింది. ఆ సందేశం వారికి కొంతవరకయినా పరిచితమయిందే కాబట్టి, స్వీకారానికి వారెంతో శ్రమపడనక్కరలేకపోయింది.

రెండవదేమంటే, ఆ నగరవాసుల్లో అవస్, ఖజ్‌రజ్ అనే రెండు ప్రముఖ వంశాల్లో వంశపారంపర్యంగా వస్తున్న విరోధాలు పెరిగాయి.

మక్కావాసుల సహాయాన్ని తమ తమ వైపునకు ఆకర్షించడానికి రెండు పక్షాలున్నూ ప్రయత్నాలు సాగించాయి. వారి రాయబారాలు మక్కా చేరాయి. సందర్భవశాత్తు ఇరుపక్షాల రాయబారులున్నూ మహాప్రవక్త (సఅసం)ను కలుసుకున్నారు. అప్పుడు మానవత్వ మహోపకారి (సఅసం) వారిని, పరస్పరం ఘర్షించుకునే దురాలోచన విడనాడాలని ఉద్బోధించి, దైవసందేశాన్ని వారి ఎదుట విశదీకరించారు. సృష్టికోటికి ప్రభువు ఒక్కడే గనుక మానవులంతా సహోదరులే అన్నభావం, అందరూ ప్రేమానురాగాలతో మెలగటమే తమ ప్రభువు అభీష్టం అనే తలంపు వారిని ఎంతో ఆకర్షించాయి. దైవాదేశానుసారం జీవించడంలోనే మానవశ్రేయం, సౌభాగ్యాలు ఉన్నాయని గ్రహించటానికి వారికెంతో కాలం పట్టలేదు. ఈ క్రొత్త విశ్వాసాలు, క్రొత్త సిద్ధాంతాలు, క్రొత్త దృక్పథాలు వారి హృదయ జగత్తునే మార్చివేశాయి. వారు వినూత్న ఉత్తేజంతో ఎస్రిబ్‌కు వెళ్ళి ఘర్షణ ప్రియులైన తమ సోదరులకు, మానవుల్లో సౌభ్రాతృత్వం జనింపజేసే సర్వమానవ సమానతావాదాన్ని ప్రసాదించే ఈ మధుర సందేశాన్ని అందజేసి వారిలోనూ సరిక్రొత్త అనుభూతుల్ని కలిగించారు. ఆ తరువాత వారి ఉమ్మడి నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం మహాప్రవక్త (సఅసం)తో సంప్రదించటానికి వచ్చింది. తాము ఆశ్రయించిన ఈ నూతన జీవిత విధానాన్ని వ్యాపింపజేయటానికి, దైవవాణి ఔన్నత్యం కోసం చేసే కృషిలో ఆయనకు శాయశక్తులా తోడ్పడగలమని హామీ ఇచ్చారు మదీనావాసులు.

## మలుపు

పరస్పరం రక్తపిపాసులయినవారు ఇలా మహాప్రవక్త నచ్చచెప్పడం వల్ల అన్యోన్యంగా ప్రేమించుకునేవారుగా మారారు. అప్పటికే ఎస్రిబ్‌లో "ముహమ్మద్" "ఇస్లాం" పేర్ల చర్చ ఇంటింటా జరగసాగింది. ఇస్లాం మార్గాన్ని అనుసరించటానికి సంకల్పించుకున్న వారు అధికమయ్యారు.

మరుసటి సంవత్సరం కాబా యాత్రకు వచ్చిన 12 మంది మదీనా వాసులు "అక్బా" అనేచోట రహస్యంగా మహాప్రవక్త (సఅసం) ను సందర్శించారు. మక్కాలోని ప్రతికూల వాతావరణాన్ని వదలి ప్రశాంతంగా దైవాదేశం ప్రకారం జీవించేందుకు తమ నగరానికివస్తే తాము ధన ప్రాణాలతో సహకరిస్తామని మాట ఇచ్చారు. తమను చీకటి లోయలో నుంచి పైకిలాగి వెలుగు నిండిన ఔన్నత్యాలకు ఎక్కే మార్గం చూపిన దైవసందేశహరుడు అష్టకష్టాలపాలవుతుంటే సత్య ప్రియులు చూస్తూ ఎలా సహించగలరు? ఈ ఆహ్వానాన్ని స్వీకరించటం పరిస్థితుల కారణంగానే కాక దైవాజ్ఞానుసారంగానూ తప్పనిసరి అయింది. ఈ వార్త మక్కాలోని మిథ్యావాద ధ్వజవాహకుల చెవిన పడగానే వారు ఉగ్రులై ఎస్రిబ్ వాసులను భయపెట్టసాగారు.

కాని ఎస్రిబ్ నివాసులయిన కొందరు ముస్లిమేతరులే వారి ధోరణిని నిరసించారు. ఇక, అక్కడినుండి చల్లగా తప్పుకోవడం తప్ప మక్కా వారికి గత్యంతరం లేకపోయింది.

మహాప్రవక్త (సఅసం) ఉద్యమంలో ప్రస్ఫుటమైన ఈ మలుపును గుర్తించడానికి దాని వాస్తవికతను తీవ్రతను గ్రహించడానికి మక్కా బహుదైవారాధకులకు ఎంతోకాలం పట్టలేదు. జగన్నాయకులు ముహమ్మద్ (సఅసం) అనుమతిని పురస్కరించుకుని మక్కాలోని విశ్వాసులెందరో అప్పుడే ఎస్రిబ్ వైపునకు పురోన్ముఖులయ్యారు. దీని మూలంగా మహాప్రవక్త(సఅసం) సయితం మక్కా "అధిపతుల" బారినుండి సురక్షితంగా వెళ్ళి పోగలరన్న విషయం అందరికీ తేటతెల్లమయింది.

మక్కావాసులు సాధారణంగా తమ సాంస్కృతిక సభలు ఏర్పాటు చేసుకునే "దారున్నద్వ" అనే చోట అత్యవసర సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు. అందులో మిథ్యావాదులంతా చేరి ఏ విధంగానైనా ప్రవక్త శ్రేష్ఠునికి ఇక ప్రపంచంలో సజీవంగా ఉండే అవకాశం ఇవ్వకూడదని ఏకగ్రీవంగా

తీర్మానించుకున్నారు. అయితే ఈ తీర్మానాన్ని సఫలీకృతం చేసే ఘనత ఎవరికి దక్కాలి? తత్ఫలితంగా ముహమ్మద్ (సఅసం) బంధువుల ధాటికి తట్టుకునేదెలా? అన్న సంశయాలు ఉద్భవించాయి. వాటికి ఒకరు సూచించిన పరిష్కారం ఇదిః ప్రతి వంశంలోనుంచి ఒక యువకుణ్ణి తీసుకుని ఒక సంయుక్తదళం తయారుచేయాలి. అప్పుడు ప్రవక్త(సఅసం) బంధుమిత్రులు ఈ సమైక్యతను ఎదిరించేందుకు సాహసించరు. ఈ విధంగా చివరి దైవ సందేశహరుని హతమార్చే సన్నాహాలు జరిగాయి.

ఈ కుతంత్రం మహాప్రవక్త (సఅసం)కు తెలిసిపోయింది. దైవం రక్షణభారం వహించిన వారిని కక్షబూని ఎవరు ఏ హాని చేకూర్చగలరు? మిథ్యావాదుల దుష్టపథకాలపై దైవిక నిర్ణయాలు చిరునవ్వు నవ్వాయి.

మహాప్రవక్త (సఅసం)కు ప్రతికూలంగా ఎన్ని పన్నాగాలు పన్ని ఆయన్ని ఎన్ని విధాలుగా హింసించినా ఒకటి మాత్రం ఆయన ప్రాణ శత్రువులు సయితం అంగీకరించారు. పరమ విరోధులు కూడా ఒప్పుకున్నారు– అది ఆయన విశ్వసనీయత! ఆయన సత్య తత్పరతను, నిజాయితీని ఒక్క క్షణానికయినా శంకించలేకపోయారు ఖురైష్ ప్రజలు. అతి కఠినమయిన ఈ ప్రతికూల వాతావరణంలోనూ మక్కావాసులు తమ ధనం ధాన్యాది పదార్థాలను వస్తుసామగ్రిని పరిరక్షణకోసం ముహమ్మద్ (సఅసం) వద్దనే పొందుపరచేవారు. ఎస్రిబ్‌కు వెళ్ళిపోవడానికి నిర్ణయించుకున్న తరువాత, తన స్థానాన తన బాబాయి కుమారుడు– ఇస్లాంను వినీవినగానే స్వీకరించిన నవ యువకుడయిన సహచరుడు–అలీని, ఎవరి అమానతులు వారికి అప్పగించేందుకు నియమించారు మహాప్రవక్త (సఅసం).

## మక్కా జీవితం–సింహావలోకనం

మదీనా( ఎస్రిబ్)లో మహాప్రవక్త(సఅసం) కార్యకలాపాలను పరిశీలించే ముందు మక్కా జీవితంలో దైవదౌత్యపు 13 ఏండ్లు ఎలా గడిచాయో,

ఇస్లామీయ ఉద్యమంలో ఏఏ అంశాలపై పురోగతి జరిగిందో గమనిద్దాం.

★ ఇస్లామీయ మౌలిక విశ్వాసాల విపులీకరణ జరిగింది. ముఖ్యంగా దేవుని ఏకత్వం, దౌవదౌత్యం, మరణానంతర జీవితాలను గురించి విశ్వాసాలు సవివరంగా చర్చించబడ్డాయి. "లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్" (అల్లాహ్ తప్ప మరే ఇతర ఆరాధ్య దైవం లేనేలేడు. హజ్రత్ ముహమ్మద్ (సలసం) ఆయన సందేశహరుడు) అనే ప్రాథమిక సద్వచనాన్ని విశ్వసించి దాన్ని ధృవపరచే వారిని ముస్లింలుగా పరిగణించటం జరిగింది.

★ ఇలా ఈ సిద్ధాంతాన్ని విశ్వసించి ముస్లిములైన వారికి నైతిక శిక్షణ ఇవ్వబడింది. వారిలో ఆత్మ విశ్వాసం, ఆత్మ నిగ్రహం, సంకల్ప నిరతి, పరిశ్రమనియతి, అచంచలమైన దైవ విశ్వాసం, ప్రగాఢమయిన మానవ ప్రేమ, దీక్ష, ఏకాగ్రత, ధైర్యసాహసాల్లాంటి ఉన్నతమైన గుణాలు పెంపొందించటం జరిగింది. నిర్మలమైన ఒక సమాజ నిర్మాణానికి కావలసిన యోగ్యతలు, శక్తి సామర్థ్యాలు వారిలో సృష్టించి అవి వికాసమొందే అవకాశాలు కల్పించబడ్డాయి.

★ ఈ లక్ష్యాలను సాధించటానికి దినమూ ఐదు వేళల సామూహిక ప్రార్థనల (నమాజ్) ద్వారా నిత్య జీవితంలో దైవభీతితో మెలిగే శిక్షణ ఇవ్వబడింది. ఐహిక సుఖ సంపదల్ని తోటి సోదరులతో పంచుకునే ఔదార్యం, దైవ మార్గాన కృషి చేసేవారి కష్టసుఖాల్ని తమ కష్టసుఖాలుగా భావించే సద్గుణం విశ్వాసులందరిలో జనించే తర్ఫీదు ఇవ్వబడింది. ఇలానే మిథ్యావాదులచేత రకరకాలుగా పీడింపబడినప్పుడు సహసభావంతో మసలుకునేందుకు ప్రబోధించబడింది. కష్టసుఖాల్లోనూ, కలిమిలేముల్లోనూ, సత్య సంధతను, భక్తితత్పరతను, నీతీ నిజాయితీని విడనాడకుండా

మసలుకునేలా ప్రతి ముస్లింలోనూ నైతిక విలువల్ని ప్రతిష్ఠించటం జరిగింది.

మక్కావాసులు మహాప్రవక్త (సఅసం) పట్ల ఎంతగా శత్రుత్వం వహించినా, ముస్లింలను ఎంతగా బాధలపాలు చేసినా, వీరి నైతిక ఔన్నత్యాన్నీ, నిజాయితీని మాత్రం కాదనలేకపొయ్యారు.

## ఓ మక్కా! నీకు సలాము

ఇది 13 ఏండ్లలో ఇస్లామీయ ఉద్యమం గడించిన ప్రగతి.

ఆనాడు "దారున్నద్వ"లో చేసుకున్న తీర్మానం ప్రకారం మక్కాలోని ప్రముఖ తెగల నవయువకులంతా మానవత్వ మహోపకారి ముహమ్మద్ (సఅసం)ను తుదముట్టించడానికి సిద్ధమయ్యారు. నడిజాము రాత్రివేళ అందరూ చేరి మహాప్రవక్త (సఅసం) విశ్రాంతి తీసుకుంటున్న గృహాన్ని చుట్టుముట్టారు. ఆయన బయటికి వస్తే తమ ఆశయం సిద్ధిస్తుందని కాచుకుని కూర్చున్నారు. అయితే అల్లాహ్ సంకేత సందేశం ద్వారా అంతా తెలుసుకున్న ప్రవక్త ముహమ్మద్(సఅసం) తన స్థానాన అలీని పడుకోబెట్టి బయటికి నడిచారు. అప్పుడు ఒక మహిమ జరిగింది. శత్రుగణం అంతా కొన్ని క్షణాలు ప్రమత్తతకు లోనయ్యారు. వారంతా చూస్తూ ఉండగానే వాళ్ళ కళ్ళ ఎదుటినుండే దైవ సందేశహరుడు (సఅసం) క్షేమంగా బయటికి వెళ్ళారు.

మనిషి అన్న తరువాత జన్మస్థలం అంటే సహజసిద్ధమైన ప్రేమానుబంధం ఉండకమానదు. మహాప్రవక్త (సఅసం) మక్కా నగరాన్ని వదలి వెళ్ళేటప్పుడు ఎంతో బాధపడ్డారు. ఆయన జీవితపు ఎన్నో ముఖ్యమైన సంఘటనలు జరిగిన పట్టణం అది. తన దైవదౌత్యపు 13 ఏండ్లలో పరీక్షా

ఘడియలు ఎన్నో తాను ఇక్కడే ఎదుర్కొన్నారు. ఎన్నో శుభప్రదమయిన మృదుమధుర స్మృతులు ఈ నగరంతో సంబంధించి ఉన్నాయి. మక్కా వదలి వెళ్ళే ముందు సహజమైన భావోద్వేగాలను ఎన్నింటినో ఎంతో కష్టంతో దిగమింగి బయలుదేరారు మహాప్రవక్త(సఅసం). ప్రాణ మిత్రులు, సహచరులయిన 'అబూబక్ర్' మాత్రం తోడుగా ఉన్నారు.

తన ప్రాణాన్ని కాంక్షించే మక్కా నాయకులు తనను వెంబడించక మానరని మహాప్రవక్త (సఅసం)కు బాగా తెలుసు.

అందుకే మామూలుగా మదీనాకు వెళ్ళే దారిని వదలి మరొక మార్గాన్ని అనుసరించారు. నూరు ఒంటెల బహుమానం ప్రకటించి ఎందరో వేటగాళ్ళను వెదకడానికి పంపారు మక్కా పురప్రముఖులు. కాని, దైవరక్షణ దైవకృప తోడు ఉంటే వారికంట పడతారా మహాప్రవక్త (సఅసం)? వాళ్ళ వృధా అన్వేషణ ముగిసిన పిదప మహాప్రవక్త (సఅసం) హజ్రత్ అబూబక్ర్ (రజిఅన్)తో ప్రయాణం సాగించారు. మంచు గడ్డకట్టే చలిలోనూ మండుటెండల్లోనూ అహర్నిశలు ప్రయాణం చేసి ఎస్రిబ్ చేరారు మహాప్రవక్త (సఅసం). (అరేబియాలో పగలంతా మలమలమాడే వేడి ఉంటే రాత్రిళ్ళు నరాల్ని కొరుక్కుతినే చలివేస్తుంది). దైవమార్గాన ఆసన్నమయ్యే కష్టాలు దైవప్రసన్నతకు సోపానాలు కదా!

ఇలా వలసపోవడమే హిజ్రత్ అనబడుతుంది. మహాప్రవక్త ఎస్రిబ్‌కు వలసపోయిన సంవత్సరం నుండి హిజ్రీ శకం మొదలయింది. అప్పటికి దైవ సందేశహరుని వయసు 53 సంవత్సరాలు. అది ఇంచుమించు క్రీ.శ. 622, సెప్టెంబర్ మాసం. మహాప్రవక్త ఎస్రిబ్ చేరినమీదట ఆ పట్టణానికి "మదీనతున్నబీ (ప్రవక్త నగరం)" లేక 'మదీనా' అని పేరు వచ్చింది.

★ ★ ★

# కొత్త సమాజం

మదీనా చేరిన మీదట మహాప్రవక్త మొట్టమొదట తీసుకున్న సాంఘిక చర్యకు చాలా ప్రాముఖ్యత ఉంది. మక్కా నుంచి వలస వెళ్ళిన ముస్లింలను (ముహాజిరీన్-హిజ్రత్ చేసిన వారు లేదా వలసపోయినవారు) స్థానికులయిన ముస్లింలతో (అన్సార్- సహాయకులు) సోదర సంబంధం కల్పించారు. ఈ విధంగా ఏర్పడిన ఇస్లామీయ సౌభ్రాతృత్వం మదీనాలోని ముస్లిమేతరులకు కొత్తగా, వింతగా తోచింది. రక్త సంబంధాలు, వంశాల, తెగల అభిమానాలు తప్ప వేరే బంధుత్వాలు ఎరుగని అరబ్బులకు ఈ సిద్ధాంతపరమయిన అనుబంధాలు, సూత్ర ప్రధానమయిన అభిమానాలు కొత్త అనుభూతుల్నే కలుగజేశాయంటే అందులో ఆశ్చర్యమేముంది.? ఇస్లాం దాని సార్వజనీన స్వభావంచేత వంశం, వర్ణం, దేశం, జాతి, తెగ వేషభాషల తారతమ్యాల్ని పటాపంచలు చేసింది. విశ్వవ్యాప్తమయిన ప్రేమాభిమానాలు, సర్వమానవ సమానత్వం, సౌభ్రాతృత్వాలు దాని అనుయాయుల్లో పెంపొందించింది. పరస్పరం నిత్యం ఘర్షించుకునే మదీనా ప్రజలు ఒకే దృక్పథం, ఒకే వ్యవస్థ, ఒకే లక్ష్యం ద్వారా సన్నిహితులయ్యారు. ఐక్యత, ప్రేమాభిమానాలతో అన్యోన్యంగా కలసి మెలసి జీవించసాగారు. మక్కా నుండి వచ్చిన తోటి విశ్వాసులయిన ముహాజిర్లను సహోదరులుగా, సమానులుగా చివరికి తమ సిరిసంపదల్లో సయితం భాగస్వాములుగా

పరిగణించారు. మహాప్రవక్త సహచరుల్లో అరేబియాలోని వివిధ తెగలకు చెందినవారేకాక, రోము దేశస్థులు, పారశీకులు, నీగ్రోలు కూడా అరబ్బులతో సమాన స్థాయిలో సమగౌరవంతో మనగలిగారు. ఈ ఇస్లామీయ సాభ్రాతృత్వమే అప్పుడు, ఇప్పుడూ మరెప్పుడయినా ప్రపంచంలోని ముస్లింలందరూ ఒకే సంఘం- ఒకే ఉమ్మత్-గా రూపొందేందుకు మూలాధారం.

మదీనా స్వతంత్ర వాతావరణంలో శ్వాసించిన ముస్లింలు సమాజ నవ నిర్మాణానికి పూనుకున్నారు; ఇస్లామీయ సమాజపు అభివృద్ధి ప్రగతులకోసం మహాప్రవక్త ద్వారా అడుగడుక్కు దైవాదేశాలు అవతరించసాగాయి. ఇస్లామీయ వ్యవస్థలో సమాజానికి అవశ్యమైన నియమ నిబంధనలు లభించసాగాయి. ప్రతి వ్యక్తి క్రియాత్మకంగా మహాప్రవక్త బోధనల, శిక్షణల నీడ, జాడల్లో మెలగటం చేత సంఘంలోని ఒక్కొక్క వ్యక్తికీ, సమాజం మొత్తానికి సక్రమమైన మార్గంలో వికాసమొందే అవకాశాలు లభించాయి. ఇస్లామీయ ఉద్యమానికి పరిణామంగా ఏర్పడిన కొత్త సమాజం కళకళలాడసాగింది. ఇస్లామీయ ప్రభుత్వానికి అదే నాంది.

మదీనాలో యూదులు, క్రైస్తవులు ఇస్లాం స్వీకరించసాగారు. కాని వారిలో ఒక వర్గానికి చెందినవారు ఇస్లాంలోని సత్యాన్ని గుర్తించినా దాన్ని ఆశ్రయించడం తమ మత స్వరూపానికి, తమకున్న 'విశిష్ట' స్థానానికీ అవమానకరమని కేవలం అహంభావంచేత దాన్ని తిరస్కరించారు. కాని 'సత్యం' ఇలాంటి ఆశంకాలకు, అనుమానాలకు, అహంభావాలకు అతీతమైనది. సత్యాన్ని గుర్తించిన క్షణమే దాన్ని స్వీకరించడంలోనే మానవుని వివేకమూ, విశిష్టతలు సార్థకమవుతాయి. సత్యాన్ని గుర్తించి దాన్ని స్వీకరించకపోవడం మానవత్వానికే అవమానకరంకాదా?

మదీనాలో యూదులు ఒక పెద్ద సమస్యగా తయారయ్యారు ప్రవక్త శ్రేష్ఠులకు. ఇస్లామీయ శాసనాంగం రీత్యా ఎవరైనా ఘర్షణ పడనంతవరకు తమ మనస్సాక్షికి ఒప్పిన జీవిత విధానాన్ని అవలంబించడానికి వారికి స్వేచ్ఛ, మత స్వాతంత్ర్యం ఇవ్వబడుతాయి. యూదుల విషయంలోనూ అలాగే జరిగింది. వారి ఆర్థిక ప్రయోజనాలు సయితం పరిరక్షించబడ్డాయి. అయితే బయటివారి వల్ల మదీనాకు ఏదైనా ఉపద్రవం వాటిల్లిన పక్షంలో వారు ముస్లింలతో సహకరించి రాజ్య రక్షణకై విరోధులతో పోరాడాలని మాత్రం వారిని కోరడమైనది. అది ఆనాటి ఇస్లామీయ ప్రభుత్వం చేసిన తొలి ఒప్పందం.

★ ★ ★

# సమర రంగంలో...

## బద్ర్ మైదానం

మహాప్రవక్త (సఅసం) మదీనా వెళ్ళి ఇస్లామీయ సిద్ధాంతాలకు అనుగుణంగా కొత్త సమాజాన్ని, కొత్త ప్రభుత్వ సంవిధానాన్ని నిర్మించడంలో నిమగ్నులై ఉండటం మక్కా బహు దైవారాధకుల్లో ఎనలేని ఈర్ష్య పుట్టించింది. ఈ నవసమాజాన్ని తుదముట్టించాలని కత్తులు దూస్తూ అవకాశం కోసం ఎదురు చూస్తూ కూచున్నారు. సందర్భవశాత్తు హి. శ. 2వ సంవత్సరం (మదీనాకు హిజ్రత్ చేసిన రెండవ ఏట) మక్కా నాయకులలో ఒకరైన అబూ సుఫియాన్ వర్తక బృందానికి ముస్లిములతో ఘర్షణ జరుగుతుందన్న అనుమానం ఏర్పడింది. దాన్ని పురస్కరించుకుని వేయిమంది సాయుధ సైనికులతో ఖురైష్ అవిశ్వాసులు ముస్లిములతో పోరాడటానికి సన్నాహాలు చేయసాగారు.

మహాప్రవక్త తన సహచరులతో సంప్రదించుకుని తమకున్న సాధనసామగ్రితో ఈ విషమ పరిస్థితిలో విరోధుల్ని ఎదుర్కోవడం తప్ప గత్యంతరం లేదని నిర్ణయించుకున్నారు. 'సత్యం' తమ పక్షాన అండగా ఉన్నప్పుడు మిథ్యావాదుల బెదరింపులకు దాసోహమనడం సత్యప్రియుల ఆత్మాభిమానానికే తీరని అవమానం. అందుకే తమ శక్తి మక్కా వాసుల శక్తికి మూడోవంతు మాత్రమే అయినా బలాబలాల పరీక్షకు సంసిద్ధులయ్యారు ముస్లిములు.

అవిశ్వాసులైన వేయిమంది సాయుధ సైనికుల్ని ముఖాముఖీ పోరాటంలో ఎదుర్కొన్న ముస్లిమ్ సైనికులు 313 మంది మాత్రమే. వారిలో గుర్రాలు కలవారు ఇద్దరో, ముగ్గురో అయితే, ఒంటెలు వాహనాలుగా కలవారి సంఖ్య 70కి మించలేదు. ఆయుధాలు సయితం అందరికీ లేవు. నిరాయుధులుగా పోరాటానికి బయలుదేరినవారే అధికం. కాని, ముస్లిముల వద్ద అచంచల దైవ విశ్వాసం, తమ ధర్మంపై గట్టి నమ్మకం, లక్ష్యం పట్ల ప్రాణాలనైనా అర్పించగల నిర్మల ప్రేమ, అద్వితీయ క్రమ శిక్షణ, ఇత్యాది ఉన్నత గుణగణాల నైతిక బలం మాత్రం పుష్కలంగా ఉంది.

ఈ యుద్ధం జరుగుతున్నది సత్యాసత్యాల మధ్యనే కాని, మక్కా మదీనావాసుల మధ్య మాత్రం కాదు అనే సచేతన భావం వారి ఆవేశోద్రేకాలను, ధైర్యసాహసాలను, శక్తి సామర్థ్యాలను రెండంతలు కొండంతలు చేసింది; తమ ప్రాణాలకన్నా ప్రియతమమయిన విశ్వాస రక్షణ, లక్ష్యసాధనాల కొరకు దేహంలోని చివరి నెత్తుటిబొట్టును సయితం చిందించే వరకు పోరాడాలన్న ప్రతిజ్ఞ, దీక్షలు వారి ఆంతర్యంలో ప్రతిష్ఠించాయి. లాభనష్టాలు, జీవన మృత్యువులు, జయాపజయాలు అన్నీ అల్లాహ్ హస్తగతమైనవే అన్న దృఢ విశ్వాసం వారిలో నుంచి ప్రాణభీతిని, ప్రాపంచిక ప్రీతిని వైదొలగించింది. దైవమార్గాన మరణం ప్రాప్తించినా వాస్తవానికి అది దైవం వద్ద నిజ జీవితంగా రూపొందుతుందనే నమ్మకం, మరణించి అమరులమై పోతామనే తలంపు, మిథ్యావాదులకు తల ఒగ్గక అమరగతులవడమే తమ నిజ ప్రభువు అభీష్టమనే ఆలోచన, ఆయన ప్రసన్నత ద్వారానే తమ జీవితం సార్థక మవుతుందనే ధీమా వారిలో దైవవాణి ఔన్నత్యానికిగాను ప్రాణాలు త్యాగంచేసే ఉత్తేజం సృజించాయి. అందుచేతనే వారు చూపిన బలపరాక్రమాలను, ధైర్యసాహసా లను తిలకించిన మక్కా అవిశ్వాసులు ముస్లిములకన్నా సంఖ్యలో అధికమై నప్పటికీ, ఆయుధబలం, వాహనాలు అమితంగా ఉన్నప్పటికీ, హడలిపోయి,

జీవచ్ఛవాల్లా తయారయ్యారు. 'విశ్వాస బలం' వారి భౌతిక బలాధిక్యతను సడలగొట్టింది.

బద్ర్ సమరం మిథ్యావాదులతో విశ్వాసుల తొలి ఘర్షణ. ఇందులో ఒకవేళ ముస్లిములకు అపజయం కలిగినట్లయితే ఇస్లామ్ సందేశానికి ధరణిపై తలదాచుకునే చోటే దొరికేది కాదు. ఈ భావమే దేవుని అంతిమ ప్రవక్త ముహమ్మద్(దైవానుగ్రహం ఆయనపై కలుగుగాక!) బద్ర్ మైదానంలో అల్లాహ్తో నివేదించుకున్న విన్నపంలో వ్యక్తమవుతుంది. అది నిర్ణయాత్మక మైన యుద్ధం.

అల్లాహ్ వాగ్దానం ప్రకారం దైవ సహాయం వచ్చింది. మక్కావాసులకు అపజయం కలగటమే కాక, వారి గొప్ప నాయకులు ఆ యుద్ధంలో హత మయ్యారు. ముస్లిముల చేజిక్కిన యుద్ధఖైదీలను కొందరిని మక్కావాసులవద్ద బందీలుగా ఉన్న ముస్లిములకు బదులుగాను, మరి కొందరిని పరిహారం చెల్లించినందుకుగానూ, ఇంకా కొందరిని ముస్లిముల బాలబాలికలకు విద్య గరపడంవల్లనూ విడుదలచేశారు. బందీలపట్ల ముస్లిముల ప్రవర్తన, వారి ఎడల చూపెట్టబడిన నమ్రతాసౌజన్యాలు అవిశ్వాసుల మనస్సులను ఎంతో ఆకర్షించాయి.

## ఉహుద్ రణభూమి

బద్ర్ మైదానంలో కలిగిన పరాజయానికి పరాభవాగ్నిలో ఆహుతి అవుతున్న మక్కావాసులు తిరిగి హి.శ. 3వ సంవత్సరంలో యుద్ధసన్నాహాలు చేయసాగారు. ఈ వార్త మహాప్రవక్త (సఅసం)కు అందగానే ఈసారి మదీనాకు దగ్గర "ఉహుద్" అనే కొండ దాపుల్లో శత్రువులతో భేటీకి నిశ్చయించుకున్నారు. మక్కావాసులు ఈ పర్యాయం అధికబలం–3 వేల సైనికుల–తో కొత్తగా తయారయిన ఆయుధాలతో రంగంలో దిగారు. ముస్లిమ్ సైనికులు 700 మంది మాత్రమే!

యుద్ధం ప్రారంభించగానే విజయం అతివేగంగా ముస్లిమ్‌ల పక్షాన నృత్యం చేయసాగింది. మక్కా అవిశ్వాసులు చెల్లాచెదరయ్యారు. అప్పుడు ముస్లిముల ఒక చిన్న పొరపాటు వల్ల రణరంగం తీరుతెన్నులే మారిపోయాయి. చివరికి మహాప్రవక్త కూడా హతమైనట్లు పుకార్లు లేవదీశారు శత్రువులు.

ఈ దుష్ప్రచారానికి ముస్లిములు కొంతవరకు ప్రభావితులయ్యారు. కాని అది శుద్ధ అబద్ధం అని తెలుసుకునేందుకు ఎంతో సమయం పట్టలేదు. తిరిగి బలాన్ని పుంజుకుని తాము కోల్పోయిన స్థానాన్ని వశపరచుకున్నారు ముస్లిములు. విజయం తిరిగి విశ్వాసులను ఆశ్రయించింది. బహు దైవారాధకు లకు పలాయన మంత్రం పఠించడంకన్నా వేరే గత్యంతరం లేక పోయింది.

ఈ పోరాటం ముస్లిమ్‌లకు చాలా గుణపాఠాలు నేర్పింది. వాళ్ళ సముద్ధరణకు సముచిత అవకాశంగా పరిణమించింది.

★ ముస్లిమ్‌లు తమ నాయకుడు, దైవసందేశహరుడైన ముహమ్మద్(సఅసం) ఆదేశాన్ని ఉల్లంఘించడం వల్ల దైవాగ్రహానికి పాత్రులయ్యారు–ఈ ధోరణిమారాలి. ఇంకా క్రమశిక్షణలో కొరత చూపడం మూలానే ప్రథమంలో విజయం శత్రువుల హస్తగతమైంది.

★ ముహమ్మద్(సఅసం) మరణవార్తను వినగానే ముస్లిములు వెనుకంజ వేయడం వారి దైవ విశ్వాసానికి ప్రతికూలమైన విషయం. అల్లాహ్‌పై గల నమ్మకాన్ని, ఆయన సహాయం వల్లనే తాము పోరాడగలమన్న యదార్థాన్ని వారు విస్మరించారు. ఈ వైఖరిని ముస్లిమ్‌లు సంస్కరించు కోవాలి. లేకపోతే వారి ధార్మిక విశ్వాసమూ, దాని ఔన్నత్యానికి వారు సలిపే కృషి అంతా నిష్ఫలమౌతుంది.

★ ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా ధైర్యసాహసాలను, లక్ష్యసిద్ధికోసం జరిపే కృషిని, సుతరామూ వదలి పెట్టకూడదు.

## యూదుల నమ్మకద్రోహం

ఉహుద్ పోరాటానికి పిదప మదీనాలోని యూదులు ముస్లిమ్‌ల ఘన విజయాన్ని, ఇస్లామ్ ఔన్నత్యాన్ని చల్లనిగుండెలతో చూడలేకపోయారు. వారిలో ఈర్ష్య జనించసాగింది. క్రమంగా తాము చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించ సాగారు. ముస్లిమ్‌లకు ఉహుద్‌లో కలిగిన అల్పకాలిక పరాజయాన్ని ఎత్తిపొడుస్తూ కోపాన్ని రేకెత్తించసాగారు. చిన్న చిన్న ఘర్షణలు కూడా కాసాగాయి. చివరికి మహాప్రవక్తను హత్య చేసే కుట్ర కూడా చేశారు. సమయానికి సమాచారం అంది ఆ పన్నాగాన్ని వమ్ము చేశారు విశ్వాసులు. ఇక మూఢుల దుర్మార్గం ముదిరిందని, వారిని ఇంకా అక్కడ ఉండనివ్వడం శ్రేయస్కరంకాదని తలచి, దురుద్దేశపరులైన వారిని దేశం నుండి బహిష్కరించారు ముస్లిములు.

ఇలా బహిష్కృతులైన యూదులు ఊరకే కూచోలేదు. చుట్టు ప్రక్కలనున్న అవిశ్వాసుల్ని సంఘటితపరచి మక్కా వారి సహకారంతో హి.శ.5వ సంవత్సరాన మదీనాపై దండెత్తే ప్రయత్నాలు కొనసాగించారు. ముందే గూఢచారులతో విషయాన్ని గ్రహించారు మహాప్రవక్త. పర్షియా దేశవాసి అయిన సహచరుడు "సల్మాన్ ఫార్సీ" సలహా ప్రకారం మదీనా చుట్టూ కందకం త్రవ్వారు. అనుచరుల సహాయంతో, శత్రువులు వచ్చి ఆశించని విధంగా ఈ కొత్త ఏర్పాటును చూసి బిత్తరపోయారు. కొన్ని రోజుల వరకు విశ్వాసులు కందకానికి ఈవల నుంచి శత్రువుల్ని ప్రతిఘటించారు. ఒక రోజున ఆకస్మికంగా తుఫాను గాలి లేవడం మూలాన శత్రు సైన్యం గుడారాలు లేపుకుని తిరుగు ప్రయాణం పట్టింది.

## హుదైబియా ఒప్పందం

ఇస్లామ్ సందేశం అహరహం ప్రవర్ధమానమవసాగింది. చుట్టుప్రక్కల

మున్న ఎన్నో తెగలు ఇస్లామ్‌ను ఆశ్రయించసాగాయి. పైగా ఇంతవరకు జరిగిన పోరాటాల్లో ముస్లిముల బలాధిక్యత, నైతిక విశిష్టత, తమ ధర్మంపై వారికున్న స్థయిర్యం, మక్కావాసులు సమేతంగా అందరికీ కొట్టవచ్చినట్లు కానరావటం మూలాన ఇంటాబయటా ఇస్లామీయ ప్రభుత్వం పటిష్టం కాసాగింది. మహాప్రవక్త (సఅసం) జీవితంలో ఒక విధంగా ప్రశాంతత ఏర్పడిందనే చెప్పుకోవచ్చు. అప్పుడు, హి.శ. 6వ సంవత్సరం తన ప్రముఖ సహచరులతో కాబాయాత్రకై మక్కా పోవాలని నిశ్చయించుకున్నారు మహాప్రవక్త (సఅసం). తన శాంతియుత యాత్రను ఎవరూ అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశ్యంతో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మక్కా ప్రజలకు ఈ విషయం తెలిసింది. మహాప్రవక్త (సఅసం) ఉద్దేశ్యాన్ని శంకించటానికి తావులేదని మక్కా వారికి గట్టి నమ్మకమున్నా, ముందుగా తన నాయకుల అనుమతిలేకుండా మహాప్రవక్త (సఅసం) మక్కా ప్రవేశించటం తమకు ఎంతో పరాభవకరమని, తమ ధార్మిక విశిష్టతకు చెప్పరాని ఓటమి జరుగుతుందని భావించి మహాప్రవక్త (సఅసం) వారి బృందాన్ని హుదైబియా అనేచోట నిలిపివేశారు. వారి మక్కా ప్రవేశాన్ని ససేమిరా ఒప్పుకోలేదు. ఎన్నో సంప్రతింపులు జరిగిన తరువాత ఈ క్రింది ఒప్పందాన్ని ఇరుపక్షాలవారు ఆమోదించారు.

★ వచ్చే ఏడాది తమ హజ్ యాత్రకు మక్కావాసులు ఎలాంటి ఆటంకటం కలుగజేయరన్న హామీతో ముహమ్మద్ (సఅసం) ఈ ఏటికి తన యాత్రా కార్యక్రమాన్ని విరమించుకోవాలి.

★ వచ్చే పది సంవత్సరాల వరకు ఇరుపక్షాల వారు యుద్ధవిరమణను పాటించాలి.

★ అరేబియా తెగలో ఎవరయినా యధేచ్ఛగా ఇరుపక్షాల వారిలో

ఎవరయితోనైనా సంధి ఒడంబడికలు చేసుకోదలచుకుంటే, ఇరుపక్షాల్లో ఎవరికీ అభ్యంతరం ఉండరాదు.

★ మదీనా సరిహద్దుల్లో నుంచి పోయే ఖురైష్ వాణిజ్య బృందాలకు ఎలాంటి ఆటంకం ఉండబోదు.

★ మక్కావాసుల్లో, ఖురైష్‌కు చెందిన వ్యక్తి ఎవడైనా మదీనా వెళ్ళిపోతే అతన్ని తిరిగి మక్కాకు పంపివేయవలసి ఉంటుంది. కాని, మదీనాకు చెందిన ముస్లిమ్ ఎవరైనా మక్కా వెళ్ళినట్లయితే అతన్ని తిరిగి మదీనా పంపటం జరగదు.

ఈ ఒప్పందం ప్రత్యక్షంగా మక్కావారి వైపు మొగ్గి ఉన్నందుకు ఇది తాము ఆశ్రయించిన సత్య ధర్మంపట్ల పరాభవంగా భావించారు ముస్లిమ్‌లు. కాని ఈ ఒప్పందాన్నే "ప్రస్ఫుటమైన ఘన విజయం"గా పేర్కొన్నది దివ్య ఖుర్‌ఆన్. ఇది విన్నాక కొంతవరకు విశ్వాసుల హృదయాలు స్థిమితమయ్యాయి. దైవవాణియొక్క ఈ భవిష్యద్వచనం ఒప్పందం జరిగిన కొంత కాలానికి నిజమని రుజువయింది.

## అపజయంలో దిగ్విజయం

★ యుద్ధ విరమణ ఒప్పందం జరగటంవల్ల మహాప్రవక్త(సఅసం) ప్రశాంతంగా సందేశ ప్రచారాన్ని కొనసాగించగలిగారు. ఇస్లామ్‌లోని హేతుబలం, సహజత్వం జనుల్ని ఇట్టే ఆకర్షించాయి. ఇస్లామ్ దూరప్రదేశాల వరకు వ్యాపించసాగింది.

★ ఇస్లామ్‌ను స్వీకరించిన వారి నైతిక శిక్షణ ఎంతో చక్కగా, ఏకాగ్రతతో చేయడానికి అవకాశం లభించింది.

★ మక్కావాసులు మదీనా గుండా వ్యాపారరీత్యా పోయేటప్పుడు, మదీనాలో

తమ బంధువుల్ని చూడటానికి వచ్చినప్పుడు, ఇస్లామ్ విశిష్టతను, మహత్తును, దాన్ని స్వీకరించిన వారిలో వచ్చిన పవిత్ర పరిణామాన్ని కన్నులారా చూడగలిగారు. తిరిగి మక్కా వెళ్ళినప్పుడు వాటి గురించి తమ బంధుమిత్రుల్లో వివరించుకోవడం మూలాన మక్కాలోని సజ్జనుల్లో ఇస్లామ్ ఎడల, సుహృద్భావం ఏర్పడింది.

ముస్లిమ్‌లు, మక్కా ప్రజలగురించి ఒక విధంగా నిశ్చింతులై, తమ పరమ శత్రువులైన యూదులను తుదముట్టించడానికి పూనుకున్నారు. ఖైబర్ యుద్ధంలో వీరి బలాన్ని పూర్తిగా త్రుంచివేయగలిగారు.

సందేశ ప్రచారానికిగాను మహాప్రవక్త(సఅసం) కొనసాగించిన ఉద్యమం అరేబియాలో మాత్రమేకాక ఇతర దూరదేశాలవరకు వ్యాప్తం కాసాగింది. ఈ సందర్భంలో మహాప్రవక్త (సఅసం) పర్షియా, రోమ్, బాగ్దాదు, ఇథోపియా రాజులను ఇస్లామ్ వైపునకు ఆహ్వానిస్తూ సందేశ పత్రాలు పంపారు. కాని, పర్షియా, రోమ్ లాంటి ఆనాటి అగ్రరాజ్యాలు ఈ పిలుపు తమకు అవమానకరమని భావించాయి. అనాగరిక అరబ్బు వ్యక్తి ఇస్లామీయ ప్రభుత్వపు రాజకీయ ఔన్నత్యాన్ని స్వీకరించమని, ఇస్లామ్ ధర్మాన్ని స్వీరించమని ఆహ్వానిస్తే వారెలా భరించగలరు? ఈ కారణంగానే మహాప్రవక్త (సఅసం) తన మిగతా జీవిత కాలమంతా సిరియా సరిహద్దుల్లో చాలా తీవ్రమైన సైనిక చర్యలు తీసుకోవలసిన పరిస్థితులేర్పడ్డాయి.

ఈ యుద్ధాలు, ఒప్పందాలు, ప్రభుత్వ నిర్వహణ, వీటికై దివ్య ఖురాన్‌లోనూ, మహాప్రవక్త (సఅసం) బోధనల్లోను వివరమైన ఆదేశాలు, శాసనాలు, నియమాలు, నిబంధనలు– అంతా గమనిస్తే మహాప్రవక్త(సఅసం) బోధించిన ఇస్లామ్ పరిధిలో మానవుని వ్యక్తిగత జీవితమే కాక జీవితపు సామూహిక రంగంకూడా ఇమిడి ఉందని, ఆధ్యాత్మిక నైతిక శిక్షణలే కాక మానవుని భౌతిక అవసరాలకు సయితం ఇస్లాంలో ఆదేశాలున్నాయనీ

ప్రస్ఫుటంగా బోధపడుతూనే ఉంది. ఇంకా వివరంగా చెప్పాలంటే మనిషి విశ్వాసాలు ఎలా ఉండాలి? ఏ విషయాల్ని నమ్మాలి, మరే విషయాల్ని నమ్మకూడదు? ఎవరి యెడల ఆరాధనాభావం కలిగి ఉండాలి? పూజాపురస్కారాలు ఎవరికి జరపాలి? పెళ్ళి పేరంటాలలో ఏ నియమాలు పాటించాలి? ఏఏ సూత్రాలపై, సిద్ధాంతాలపై కుటుంబ వ్యవస్థను, సామాజిక జీవితాన్ని చక్కదిద్దుకోవాలి? ఇంకా జీవనోపాధి సముపార్జనకు అవధులు, ఆర్థిక వ్యవస్థకు పునాదులు ఏవి? ఏ సిద్ధాంతాల ప్రాతిపదికపై రాజకీయక్షేత్రాన్నీ, అంతర్జాతీయ సంబంధాల్ని నిర్మించుకోవాలి? అన్న ప్రశ్నలన్నింటికీ ఇస్లామ్ తృప్తికరమైన సమాధానమిస్తుందని అవగతమవడంలేదా?

## మక్కా ఆహ్వానించింది

అరేబియాలోని రెండు శత్రుతెగలు హుదైబియా ఒప్పందాన్ని పురస్కరించుకుని ఒకరు మక్కావారితోనూ మరొకరు ముస్లింలతోనూ ఒడంబడిక చేసుకున్నాయి. ఖురైష్ ప్రజలు తమతో ఒడంబడిక చేసుకున్న తెగతో పరోక్షంగా సహకరించి ముస్లిమ్‌ల ఒడంబడికదారులతో ఘర్షణకు ఉపక్రమించారు. ఇలా హుదైబియా ఒప్పందాన్ని మక్కా అధినేతలు అతిక్రమించటంచేత మహాప్రవక్త (సఅసం)కు మక్కాపై దాడిచేయడం తప్ప గత్యంతరం లేకపోయింది.

కడు నిస్సహాయస్థితిలో మక్కా వదలివెళ్ళిన 8 ఏళ్ళకు (హి.శ. 8వ ఏట) మహాప్రవక్త (సఅసం) తిరిగి మక్కా దరిదాపుల్లోకి చేరారు- ఈసారి దీనావస్థలో కాదు, 10,000 అనుచరులతో, విజేతగా! ఒకప్పుడు తనని తన సహచరుల్ని పీడించి, తన సందేశంపట్ల నిరాదరణ చూపిన శత్రుగణమంతా తన హస్తగతమవబోతున్నారు. తాను నడిచిన దారిన ముండ్లపొదలు పడవేసినవారు, తాను ప్రార్థనలో నిమగ్నులై ఉండగా అసహ్యంగా

ప్రవర్తించినవారు, తన అనుచరుల్ని ప్రాణవిదారకంగా హింసించినవారు, చివరికి తనను చంపదలచుకున్న వైరులంతా కలవబోతున్నారు. తన మాటల్ని, తన సందేశాన్ని అవహేళన పాలు చేసినవారు, తన గురించి తన ఉద్యమం గురించి రకరకాలుగా దుష్ప్రచారం చేసిన పిరికివారంతా, మిథ్యా వాదులంతా ఎదురవబోతున్నారు, అయితే వారంతా రంగంలో లేరు. ఆయన్ని (సఅసం) ప్రతిఘటించటం అనుచితమని, అసాధ్యమని తలంచి ఎక్కడి వారక్కడే కిక్కురుమనకుండా ఉండిపోయారు.

మహాప్రవక్త(సఅసం) మక్కానగరంలో అడుగు పెట్టగానే సర్వసామాన్య మైన క్షమాపణ, మన్నింపులను ప్రకటించారు. ఈ ప్రకటన విని మక్కా వాసులంతా నిశ్చేష్టులయిపోయారు. "ఇది వాస్తవమా?" అంటూ కళ్ళప్పగించి చూసుకున్నారు. "శత్రువులు చేజిక్కితే విజేతలు ఇలా ప్రవర్తిస్తారా? ఈయన దేశాన్ని జయించటానికి రాలేదు. ఇదేం విచిత్రమో, కనీ వినీ ఎరుగమే!" అనుకున్నారు అయోమయంగా. వాళ్ళ హృదయసీమలో సత్యం స్థాన మేర్పరచుకోసాగింది. అంధకారపు మబ్బులు విచ్ఛిన్నం కాసాగాయి. సత్యకిరణాలు ఆత్మకుహరాలలో కాంతి తోరణాలు కట్టసాగాయి. అవును మరి, ఆయన విజేతే- దేశాన్నీ, ధనాన్ని జయించడానికి రాలేదు. హృదయ జగత్తును చిత్తుచేసిన విజేత!

మహాప్రవక్త చేసిన సర్వసామాన్య మన్నింపు ప్రకటన వినగానే మక్కా ప్రజలంతా ఒక్కొక్కరే వచ్చి ఇస్లామ్ స్వీకరించసాగారు.

★ ★ ★

# విశ్వ కారుణ్యమూర్తి

ఆనాడు మహాప్రవక్తకు సర్వాధికారం ప్రాప్తమయింది. ఆయన నోట వెలువడిన ప్రతివాక్కు శాసనం అవడమూ, ప్రతి శాసనంపై తక్షణం అమలు జరగటమూ అంతా సహజమే. ఆనాడు ఆయన సమక్షంలో ఇస్లామ్ పతాకానికి దాసోహమన్న వారు ఒక్కొక్కరి గత ప్రవర్తన కన్నులకు కట్టినట్టు అగుపిస్తోంది. ఆయన ఒక చిన్నసైగ చేస్తే చాలు వారందరినీ పట్టి చిత్రవధ చేయగల అనుచరబృందం ఉంది. ఆయన అలాచేస్తే చాలా వరకు న్యాయమని భావించడం కూడా సహజమే. అయితే కారుణ్యస్వభావుడు, లోకశ్రేయానికి ఆవిర్భవించిన మానవత్వ మహూపకారి అలా చేయలేదు.

"ఇక చెప్పండి, మిమ్మల్ని ఏమి చేయమంటారో చెప్పండి." అని అడిగారు మహాప్రవక్త (సఅసం).

ఆయన ఇంతవరకు తన విజయయాత్రను కొనసాగించిన తీరును చూసిన మక్కా ప్రజలుః

"మీరు ఎంతో సహృదయుడైన తండ్రికి పుట్టారు, మీరు కూడా ఉదాత్తగుణం కలవారు" అని ముక్తకంఠంతో బదులిచ్చారు.

"పొండి, ఈవేళ మీపై ఎలాంటి ఆరోపణలేదు మీరంతా స్వేచ్ఛగా ఉండవచ్చు" అని అభయ వాక్కులు పలికారు కారుణ్యస్వరూపులు ముహమ్మద్ (సఅసం).

ఈ విధంగా మక్కా ఎలాంటి రక్తపాతం లేకుండా, ప్రతిఘటన ండా ఇస్లామీయ ప్రభుత్వ అధీనంలో శరణం పొందింది. పవిత్రమైన పగృహం కాబాలో కొన్ని వందల ఏండ్ల తరబడి పూజాపురస్కారాలు ఖుంచుకున్న శిలావిగ్రహాలు తునాతునకలు చేయబడ్డాయి. కాబా పరిశుద్ధ చబడింది. అది ఇస్లామ్ చరిత్రలో పర్వదినం.

ఇస్లామ్ స్వీకరించిన మక్కా నాయకులు, గత పద్దెనిమిదేళ్ళ నుండి స్లామ్ ఉన్నతి కొరకు ఎనలేని త్యాగాలుచేసి పాటుపడ్డవారు సమావేశమై న్న ఆ సందర్భంలో మహాప్రవక్త (సఅసం) ఎంతో దూరదృష్టితో చేసిన సంగంలో ముఖ్య అంశం ఇది:

"ఓ ఖురైష్ ప్రజల్లారా! అల్లాహ్, అజ్ఞానపు అహంభావాలను, గోత్రాల ర్వాన్ని అంతంచేశాడు, మనుషులంతా ఆదం సంతతిలోని వారే, ఆదం ట్టిలోనే సృష్టింపబడ్డారు. (కనుక మనిషి మనిషిలో స్వతహాగా ఎలాంటి రతమ్యము లేదు. అందరూ సమానులే)"

మక్కా విజయానికి పర్యవసానంగా చుట్టు ప్రక్కలనున్న అనేక రబ్బు తెగలు ఇస్లామీయ రాజ్యపరిధిలో చేరసాగాయి. అందరూ ఇస్లామ్ ండనీడల్లో జీవించే నిర్ణయానికి వచ్చారు

## ంతిమ హజ్ యాత్ర

అది హి. శ. 10వ సంవత్సరం, మహాప్రవక్త (సఅసం) తన అనుచరులు నేక మందితో కలిసి హజ్ యాత్ర చేశారు. అక్కడ సంభవించిన సంఘటనలు క్కొక్కటే 'ఇదే అంతిమ ప్రవక్త చేసే అంతిమ హజ్' అంటూ చాటాయి. ుహమ్మద్ (సఅసం) దైవదౌత్యం పరిపూర్ణం కావస్తుందనే సూచనలు ుమార్లు దైవప్రవక్త (సఅసం) మాటల ద్వారా, చేతలద్వారా ద్యోత

కమయ్యాయి. అప్పుడు ఆయన చేసిన ప్రసంగం చారిత్రక ప్రాముఖ్య గలదేగాక, ధార్మిక విషయాల దృష్ట్యా ఇస్లాం ధృకథాల విశదీకరణ రీతి యెంతో మహత్తు కలిగినది. ఇక్కడ అందులోని కొన్ని అంశాల ప్రస్తావ అసందర్భంకాదు.

★ బాగా వినండి మూఢకాలపు ఆచారాలన్ని నా పాదాలక్రిందున్నాయి (అంతమై పోయాయి).

★ అరబ్బులకు అరబ్బేతరులపై గాని, అరబ్బేతరులకు అరబ్బులపై గాని తెల్లవానికి నల్లవానిపై గాని, నల్లవానికి తెల్లవానిపై గాని ఎలాంటి ప్రాముఖ్య లేదు. మీరంతా ఆదం సంతానమే, ఆదం మట్టితోనే సృజించబడ్డారు

★ ముస్లిములందరూ పరస్పరం సోదరులే.

★ స్త్రీలపట్ల దైవభీతి కలిగి మెలగండి; మీ హక్కు స్త్రీలపై ఉంది. అలా స్త్రీల హక్కు మీపై కూడా ఉంది (దాన్ని ఉపేక్షించకండి).

మీ మధ్య నేను రెండు విషయాలను వదలి వెళ్ళుతున్నాను. వాటి పటిష్టంగా ఆశ్రయించి ఉన్నంతకాలం, స్థయిర్యంగా నిలకడగా అనుసరించినం కాలం మీరు సన్మార్గం నుంచి తప్పరు- అవి, దైవ గ్రంథం (ఖుర్‌ఆన్ మరియు నా సంప్రదాయం (సున్నత్).

ఆ సందర్భంలోనే దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ ఆయత్ (వాక్యం అవతరించింది.

"ఈ రోజు మీ జీవన సంవిధానాన్ని, ధర్మాన్ని (దీన్‌ను) మీ కోసం పరిపూర్ణం గావించాను. మీపై నా కరుణానుగ్రహాలు (ఇక దీనితో) పూర్తి చేశాను. ఇంకా ఇస్లాంను మీ జీవనవ్యవస్థగా (దీన్‌గా) సమ్మతించి అంగీ రిస్తున్నాను. (కనుక) ధర్మాధర్మ నియమ నిబంధనలు ఇందులో సూచించిన పాటించండి" (అల్ మాయిదా:3).

ఈ విధంగా మానవత్వ మహోపకారి ముహమ్మద్(సఅసం) ప్రవక్త
విపై నియుక్తులయిన క్షణం మొదలుకొని జీవితాంతం అవర్గళంగా
నవ శ్రేయానికై కృషిచేస్తూ తన జీవితపు ఒక్కొక్క కదలిక ద్వారా
సందేశాన్ని క్రియాపరంగా విశదీకరిస్తూ, దైవాదేశాలను ఆచరిస్తూ తన
వ్యాన్ని పూర్తి చేశారు. చివరి ఘడియల్లోనూ ఆయన చేసిన బోధనలు
దీసు" పుస్తకాల్లో సురక్షితంగా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ప్రస్తావించడం
ముచితం:

"బాగా ఆలకించండి, మీకంటే ముందు ప్రభవించిన జాతులు తమ ప్రవక్తల సమాధుల్ని, ధర్మ గురువుల గోరీల్ని ఆరాధనాలయాలుగా మార్చుకున్నారు. జాగ్రత్త! మీరు మాత్రం అలా చేయకండి. నేను వారిస్తున్నాను."

"ధర్మాధర్మాల నిర్ణయాన్ని నాపై ఆపాదించకండి: అల్లాహ్ హలాల్ (ధర్మమైనవి)గా నిర్ణయించిన వాటినే నేనూ హలాల్ చేశాను. అల్లాహ్ హరామ్ (అధర్మమైనవి)గా పేర్కొన్న వాటినే నేనూ హరామ్‌గా నిర్ణయించాను."

"ఓ దైవ సందేశహరుని పుత్రికా, ఫాతిమా! ఓ దైవ సందేశహరుని అత్తా, సఫియా! దైవ సన్నిధిలో మీకు ఉపకరించే వాటిని సమాయత్త పరచుకోండి. నేను మిమ్మల్ని దైవ సన్నిధిలో రక్షించలేను."

చివరికి హి.శ. 11వ సం. రబీవుల్ అవ్వల్ మాసం, 12వ తేదీన
మవారం నాడు (జూన్ 8, క్రీ.శ. 632) తన ఐహిక జీవితాన్ని చాలించి తమ
భువు "పరమ మిత్రుని" చేరువన చేరారు మహాప్రవక్త ముహమ్మద్,
ల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ బారిక్ వ సల్లిం.

మహాప్రవక్త(సఅసం) పరమపదించిన తరువాత ప్రియ అనుచరుల్లో

ఒక విధమైన, విరక్తి, వ్యాకులత మానసిక వ్యధ జనించడం సహజం గన ఆయన ప్రాణమిత్రుడు, అనుచరుల్లో అగ్రగణ్యుడైన హజ్రత్ అబూ (రజి అల్లాహు అన్హు) ఇలా ప్రకటన చేశారు.

"తెలుసుకోండి ముహమ్మద్‌ను ఆరాధించిన వారు ముహమ్మ నిజంగానే దివంగతులయ్యారని తెలుసుకోవాలి. కాని అల్లాహ్‌ను ఆరాధి వారు బాగా తెలుసుకోవాలి. అల్లాహ్ జననమరణాలకు అతీతుడు... అజరు అమరుడు, అనాది నుండి అనంతకాలం వరకు సజీవుడై ఉంటా అనాద్యంతుడు"

ఆ తరువాత విశ్వాసులకు చాల వరకు మానసిక స్థిమితం ఓదార కలిగాయి

దారీతెన్ను కానరాక సతమతమవుతున్న మానవాళికి ఈ ఆద జీవితం ప్రసాదించే మార్గాన పయనించగల విప్లవ మనస్సుల కొరకే నే లోకం నిరీక్షిస్తోంది.